

సంఘర్ష

ఎమ్. ఎస్. లక్ష్మి

ఉలిక్కిపడి కళ్ళు విప్పాడు మధు. కొద్ది క్షణాల వరకూ అతనికేమీ అర్థం కాలేదు. గదంతా అలుముకొన్న చీకటీ, కిటికీలోంచి ప్రవహిస్తున్న వెన్నెలా, లయగా శబ్దం చేస్తున్న గోడగడియారం అవన్నీ తనింతసేపూ విహరించింది కలలోనన్న విషయాన్ని తెలియజేస్తున్నాయ్.

మంచంమీదనుంచి లేచి కూర్చున్నాడతను. మధురమైన ఆ కల తాలూకు తీయదనం ఓ పక్క, అది కలేనా అన్న బాధ మరో పక్క అతనిని చలింపచేస్తున్నాయ్.

టైము చూశాడతను. తెల్లారుజామున మూడవుతోంది. ఇంక తనకు నిద్ర పట్టటం కల్ల.

మంచంమీదకు వాలి కిటికీలోనుంచి వెన్నెలను ప్రవహింపజేస్తున్న చంద్రుడి వంక చూడసాగాడు.

అక్కడ కూడా అతనికి ఆ యువతి ముఖమే కనిపించసాగింది ఎంత అందం! ఎంతటి ఆకర్షణ! అంతటి అందమయిన అమ్మాయిలు ఇంకెవరయినా ఉంటారంటావా? ఊహూ! తనకి నమ్మకం లేదు. ఆమెను చూస్తున్నంతసేపూ తను సర్వస్వం మర్చిపోయాడు.

తను బి. ఏ. పరీక్షలు రాయడానికని హాల్‌టికెట్ తీసుకుని బయటికొస్తున్నాడనీ, తనున్నది కాలేజీలోననీ, వరండా అంతా ఇంకా చాలామంది విద్యార్థినీ విద్యార్థులతో నిండి ఉందనీ – ఇవేమీ గుర్తులేవు తనకి. ఆమె ఆఫీసురూమ్ వేపు నడుస్తూంటే కళ్ళప్పగించి ఆమె వంకే చూస్తూ నిలబడిపోయాడు ఆమె ప్రతి కదలికా తన గుండెలమీద ముద్రించుకు పోతోంది. "హాల్ టికెట్స్ ఎక్కడ ఇస్తారు?" ఓ పక్కగా నిలబడ్డ ఇద్దరమ్మాయిల దగ్గరికెళ్ళి అడిగిందామె.

అంటే ఆమెకూడా తనలాగే పరీక్షలు రాస్తోందన్నమాట. అరగంట తర్వాత హాల్‌టికెట్ తీసుకుని ఆమె తిరిగివచ్చే వరకూ మంత్రించినట్లు అక్కడే నిలబడి పోయాడు సృష్టిలోని సౌందర్యమంతా ఆమెలో పొందుపరిచాడు దేముడు. హాల్‌టికెట్ బాగ్‌లో పెట్టుకుంటూ బయటకు వెళ్ళిపోతున్న ఆమెను తనకు తెలియకుండానే అనుసరించాడు.

ఆమె రిక్షా ఎక్కి వెళ్ళిపోతూంటే తన మనసు విలవిల లాడిపోయింది. అంతే! ఆ క్షణంనుంచీ తను పూర్తిగా మతి పోగొట్టుకున్నాడు. కళ్ళముందు అందాలు చిందే ఆమె ముఖమే కనబడుతోంది.

మధు ఆలోచనల్లో తేలిపోతుండగానే తెల్లారిపోయింది.

ఆ రోజునుంచే తనకి పరీక్షలు ఆమెను చూడకముందు పరీక్షల గురించీ తన చదువు గురించీ ఆలోచించేవాడు. ఇప్పుడు ఆ విషయమే మనసుకి పట్టటం లేదు.

పరీక్షకు టైము అవకముందే కాలేజీకి చేరుకున్నాడతను. ఆలస్యమయితే ఆ అందాల భరిణను చూసే అవకాశం తప్పిపోతుందేమోనని భయం. గేటు దగ్గర్లోనే ఉన్న చెట్టుకింద నిలబడి గేటు లోపలికి వచ్చే అమ్మాయిలను పరీక్షగా చూడసాగాడు. అరగంట తర్వాత అతని కళ్ళల్లోకి హఠాత్తుగా ప్రాణం వచ్చినట్లు అయింది.

ఆమె రిక్షా దిగి లోపలికి వస్తోంది. ఆమె నడకలో మిగతా అమ్మాయిల్లా వయ్యారాలు ఒలకటంలేదు. ఓ విధమైన ఠీవి, హుందాతనం కనబడుతున్నాయ్. ఆమెకు సమీపంగా ఆమెతోపాటు నడిచాడు మధు ఒక్కక్షణం ఇద్దరి కళ్ళూ కలుసుకున్నాయి. మధు శరీరమంతా ఆ చూపు విద్యుత్ ప్రవహింపజేసింది. మరుక్షణం ఆమె చూపులు మరల్చేసుకుంది. ఆమె వివరాలు తెలుసుకోవాలన్న కోరిక అధికమయి పోయిందతనికి. తనకు తెలిసిన స్టూడెంట్స్‌ని ఎంతమంది నడిగినా ఏమీ తెలీటం లేదు. ఆమె ప్రైవేట్‌గా బి. కామ్. పరీక్షలు రాస్తుందన్న విషయం ఒక్కటే తెలిసింది.

పరీక్షకు వెళ్ళేటప్పుడు, బయటికొచ్చే

ఎప్పుడూ ఆమెను చూస్తేగానీ మనశ్శాంతి ఉండటం లేదు. అయినా ఈ పాడు పరీక్షలు ప్రతిరోజూ ఉంటే ఎంత బాగుండేది! రోజు విడిచి రోజు ఉండటం మూలాన ఆమె కనిపించని రోజు తను అశాంతి పాలవుతున్నాడు. ఒక్కరోజు ఆమెను చూడకుండా గడవటం దుర్భరమవుతోంది. చూస్తున్న కొద్దీ ఆమెనే అనుక్షణం చూస్తూ గడపాలనీ, ఆమెతో కొద్దిక్షణాలు మాట్లాడే అవకాశం కలిగితే బావుండుననీ కోరిక పెరిగిపోసాగింది. ఒకటి రెండు సార్లు ఆమెను పలుకరించాలన్న మొండి ధైర్యంతో సమీపంగా నడచికూడా ఆమె గంభీరత చూసి వెనక్కి తగ్గాల్సి వచ్చింది. కానీ మనసులోని ఆవేదన పెరిగిపోసాగింది. తన మనసుని ఆమెకు ఒక్కసారి తెలియజేయాలి. ఆమె తన నెంతగా ఆకర్షించిందీ, ఆమెను చూచిన మరుక్షణం నుంచీ తనెంత ఉన్మాదుడయిపోయిందీ ఆమెతో చెప్పాలి. ఆమెను తన హృదయపీఠం మీద నిలుపుకుని రాత్రింబగళ్ళు ఎలా ఆరాధిస్తుంది, కను మూసినా, తెరచినా ఆమె అందం తన నెలా వేటాడుతోందీ – ఇవన్నీ ఆమెకు తెలియజేయాలి. కానీ ఎలా సాధ్యమది? ఆమె తనతో మాట్లాడుతుందా? తన మాటలు వింటుందా? ఊహూ! ఆమె తనతో మాట్లాడదు. ఒకవేళ ఆమె మాట్లాడినా తను ఆ ఆనందంలో నోరు విప్పగలడా?

హఠాత్తుగా ఓ ఆలోచన తట్టిందతనికి.

అవును! ఆమెకి ఉత్తరం వ్రాయాలి. ఆ ఉత్తరంలో ఆమెకి తన హృదయం కనిపించాలి. వెంటనే కాగితం తీసుకుని రాయసాగాడు మధు. ఎంతో సేపటి తర్వాత గానీ ఆ ఉత్తరం పూర్తికాలేదు.

అందాలరాశికి,

నమస్తే. ఈ ఉత్తరం రాసిందెవరా అని ఆశ్చర్యపోతున్నారు కదూ! నా పేరు మధు. నేను బి. ఏ. ఎగ్జామ్స్ వ్రాస్తున్నాను. మీరు హాల్ టికెట్ కోసం వచ్చిన రోజున ప్రథమంగా మిమ్మల్ని చూశాను. మిమ్మల్ని చూడగానే నా హృదయం తీవ్రంగా స్పందించింది. ఏ అప్సరసో దివి నుండి భువికి దిగి నడచి వస్తోందేమోనన్న భ్రమ కలిగింది.

మీ అందం, ఆకర్షణ నన్ను పూర్తిగా పిచ్చివాడిని చేసినయ్. మీ అద్భుత సౌందర్యం నా హృదయం మీద ముద్రించుకుపోయింది. చూస్తున్న కొద్దీ మిమ్మల్ని ఇంకా చూడాలని తపన. ఇంత వరకూ నన్నింతగా ఆకర్షించిన అమ్మాయి లెవరూ లేరు. మీ పట్ల నా కేర్పడిన ఆకర్షణ, ఆరాధన మీకు తెలియజేయకుండా ఉండటం సాధ్యం కావడంలేదు. కానీ గంభీరంగా కనిపించే మీతో మాట్లాడడానికి సాహసం చెయ్యలేక పోతున్నాను.

అందుకే ఈ ఉత్తరం.

తరువాత నేటీల్లో చూడండి!



అన్యథా భావించరు కదూ! దయచేసి మీ పేరు, వివరాలు నాకు తెలియజేస్తారా? ఒకవేళ అది మీ కిష్టం లేకపోతే కనీసం ఆ విషయమైనా తెలియజేయరూ? ఆ ఉత్తరాన్నే గుండెల్లో భద్రంగా దాచుకుంటాను.

మిమ్మల్ని అమితంగా ఆరాధించే–

'మధు'

ఉత్తరమయితే పూర్తయింది కానీ అది ఆ అమ్మాయికి ఎలా అందజేయాలా అన్న సమస్య ఎదురయిందతనికి ఎంతోసేపు ఆలోచించాక గానీ ఉపాయం తట్టలేదు.

మర్నాడు పరీక్ష కొంచెం ముందుగానే పూర్తిచేసి బయటకు వచ్చాడు. బయట ఆమెను తీసుకెళ్ళడానికి రోజూ వచ్చే రిక్షా సిద్ధంగా ఉంది. ఆ రిక్షా తనకి బాగా గుర్తే. రిక్షా పక్కనే నిలబడి బీడీ తాగుతున్న రిక్షావాడి దగ్గరకు నడిచాడు మధు.

"ఇదిగో! చూడు! రోజూ నువ్వు నీ రిక్షాలో తీసుకెళ్ళే అమ్మాయికి ఈ ఉత్తరం ఇస్తావా?" అనడిగాడు మధు.

వాడు మధుని ఎగాదిగా చూశాడు. "ఏమిటి సార్?" అన్నాడు అర్థంకానట్లు.

"ఈ ఉత్తరం ఎప్పుడూ నీ రిక్షాలో వచ్చే అమ్మాయికి ఇవ్వాలి!" అన్నాడు మధు.

"మీరే ఇవ్వండి సార్! మధ్యలో నాకెందుకు!" అనుమానంగా అన్నాడు వాడు.

మధు ఆలస్యంచేయకుండా జేబులో నుంచి అయిదు రూపాయలు తీసి వాడి కిచ్చాడు. వాడు మారుమాట్లాడకుండా ఉత్తరం కూడా అందుకుని జేబులో పెట్టుకున్నాడు. ఈలోగా ఆమె గేట్లోంచి బయటికొస్తూ కనిపించింది. ఇంక అక్కడ ఉండబుద్ధి కాలేదతనికి. త్వర త్వరగా నడిచి ఇల్లు చేరుకున్నాడు. రెండురోజులు గడిచిపోయినయ్. ఆమె దగ్గర్నుంచి జవాబు వస్తుందన్న ఆశ సన్నగిల్లిపోయిందతనిలో.

ఆరోజు పరీక్షలేదు. 'పోస్ట్' అంటూ పోస్టుమన్ అందించిన కవరు అందుకుని ఆత్రుతగా చూశాడతను. తనకు పరిచయం లేని దస్తూరి! ఫ్రమ్ అడ్రస్ చూశాడు. 'లోకత, అని ఉంది. త్వరగా కవరు చింపి కాగితం బయటకు లాగి చదవసాగాడు. రెండు వంక్తులు చదవగానే పట్టరాని సంతోషం కలిగిందతనికి.

మధుగారూ,

నమస్తే. మీరు రిక్షా అతనిద్వారా అందించిన ఉత్తరం చదివాను. ఆ ఉత్తరం నిజంగా నాకే రాశారా అన్న అనుమానం కలిగింది. ఎందుకంటే మీరు మీ ఉత్తరంలో అందించిన అందం, అద్భుత సౌందర్యం ఇవేమీ నాలో లేవు. ఒకవేళ అది నాకే రాసివుంటే నన్ను అంతగా పొగిడినందుకు మీకు కృతజ్ఞత తెలుపుకుంటున్నాను.

నా పేరు లీలవేణి. నేను బెంగుళూరు నుంచి బి కామ్ గ్రూప్ ఎగ్జామినేషన్స్ వ్రాయడానికి కొచ్చాను. ఇంకా రెండు పరీక్షలున్నాయి. ఆఖరి పరీక్ష అవగానే బెంగుళూరు వెళ్ళిపోతున్నాను.

నా వివరాలు ఏమి వ్రాయను? వివరాలు తెలియజేయాల్సినంత గొప్ప జీవితం కాదు నది. నాకు ఏడేళ్ళక్రితం వివాహం అయింది. నాకిప్పుడు ఆరేళ్ళ పాప, నాలుగేళ్ళ బాబు ఉన్నారు. మా వారు రెండేళ్ళ క్రితం చనిపోయారు. ప్రస్తుతం నేను మా పుట్టింట్లో ఉన్నాను. బి కామ్ పూర్తిచేసి ఏదైనా ఉద్యోగం సంపాదించుకుని నా పిల్లలను నేనే పోషించుకోవాలనుకుంటున్నాను. ఈ వివరాలు చాలనుకుంటాను. అయినా ఇంతకంటే ఎక్కువ తెలుసుకుని మీరు ఏం చేస్తారు? నాతో మాట్లాడడానికి ఎందుకు భయపడ్డారు? అంత భయం కలిగించేలా కనబడ్డానా మీకు? ఇంక ఉంటానండీ.

విష్ యూ ఆల్ ది బెస్ట్

లీలవేణి.

ఉత్తరం చదివిన కాసేపటి వరకూ మధు ఈ లోకంలోకి రాలేకపోయాడు గుండెల్లో సన్నగా బాధ! ఆమెకు వివాహం అయిపోవడం, పిల్లల్ని కనడం, భర్త పోవడం కూడా జరిగి

పోయాయా! భగవాన్! ఏమిటీ విచిత్రం! అతని మనసంతా ఆవేదనతో నిండిపోయింది.

కుర్చీలో వెనక్కు చేరగిలబడి కళ్ళు మూసుకున్నాడు.

మరునాడు మామూలుగానే కాలేజి

ఆవరణలో చెట్టుకానుకుని నిలబడి ఆమె కోసం ఎదురు చూడసాగాడతను. కొద్ది నిముషాల తర్వాత, ఆమె రిక్షాలోంచి దిగింది. ఆ రిక్షా అతను ఆ చెట్టుదగ్గర నిలబడి ఉన్న మధువంక చూశాడు. వెంటనే ఆమెతో ఏదో చెబుతూ తనను చూపించడం చూశాడు మధు. ఆమె తలతిప్పి మధువంక చూసింది. చూస్తూనే లోపలికి నడిచింది. మధు అప్రయత్నంగానే ఆమెవైపు అడుగులు వేసాడు. ఆమె దగ్గరకు రాగానే "హలో!" అన్నాడు పలకరింపుగా.

"మీరు మధుగారూ కదూ!" అందామె నవ్వుతూ. అవునని తలూపాడు.

"నిన్న మీ ఉత్తరం అందింది" నెమ్మదిగా అన్నాడు మధు ఆమె చేతి కున్న వాచ్ వంక చూసుకుంటూ "పరీక్షకు ఇంకో అరగంట టైముంది కాస్సేపలా కూర్చుందామా" అని అడిగింది.

లాన్స్‌లో ఓ మూలగా కూర్చున్నారిద్దరూ.

"మీదీ ఊరేనా!" అడిగింది నీలవేణి.

"అవును!" ఆమె చొరవకి విస్తుపోతూ అన్నాడు మధు

"మీకింకా ఎన్ని పేపర్లున్నాయి వ్రాయవలసినవి".

"ఒకటే! ఇవాళే ఆఖరు."

"అదృష్టవంతులు. నాకు ఎల్లుండి ఇంకో పేపర్ ఉంది."

"పీక్కలా రోజు విడిచి రోజు కాకుండా ప్రతిరోజూ ఒకో పరీక్ష పెట్టకూడదూ! త్వరగా అయిపోయేవి కదా!" అందామె నవ్వుతూ.

సరిగ్గా ఆమె మాటలకు వ్యతిరేకంగా తనోసారి అనుకున్న విషయం గుర్తొచ్చి నవ్వొచ్చిందతనికి. అతని నవ్వు చూసి "ఎందుకు నవ్వుతున్నారు!" అని అడిగిందామె

"నేనూ మీలాగే అనుకున్నాను. కానీ పరీక్షలు త్వరగా అవాలని కాదు! రోజూ మిమ్మల్ని చూడవచ్చని!"

ఆమె కూడా నవ్వేసింది.

"నేనొచ్చి అప్పుడే ఇరవైరోజులు పైన అయిపోయింది. ఇంటి దగ్గర పిల్లలు ఏం గొడవ చేస్తున్నారో ఏమిటో," అందామె.

ఆమె అతి మామూలుగా బాగా పరిచయం ఉన్న వ్యక్తితో మాట్లాడినట్టుగా మాట్లాడేస్తోంది మధు ఎందుకో ఆమెతో స్వేచ్ఛగా మాట్లాడలేకపోతున్నాడు. టైము అవడంతో ఇద్దరూ లేచి లోపలికి నడిచారు.

"వెళ్ళేటప్పుడు కలుద్దాం" అంటూ ఆమె తను పరీక్ష వ్రాసే హాల్‌వైపు నడిచింది.

మధు పరీక్ష ఎలాగో వ్రాసానవిపించి బయటపడ్డాడు. బయటకు వచ్చి అదే చెట్టుకింద ఆమెకోసం ఎదురుచూస్తూ నిలబడ్డాడు ఓ పది నిముషాల తర్వాత ఆమె బయటకు వచ్చింది. దూరంనుంచే

మధుని చూసి నవ్వింది. దగ్గరగా వచ్చి "బాగా వ్రాసారా?" అని అడిగింది

మధు తలూపాడు.

"మీరు?" అనడిగాడు

"ఫర్వాలేదు."

నీలవేణి గేటువంక చూస్తూ "ఈ రిక్షా అతను ఇంకా వచ్చినట్టు లేదే" అంది. ఇద్దరూ ప్రొద్దుట కూర్చున్న చోటే కూర్చుని కబుర్లలోకి దిగారు. మాటల మధ్యలో నీలవేణి భర్త ఇంజనీరనీ రెండేళ్ళ క్రితం ఏక్సిడెంట్‌లో పోయారనీ, ఇప్పుడామె తండ్రి దగ్గర ఉంటోందని, ఆమె తండ్రి రిటైర్డ్ కలెక్టరనీ ఆమెనూ, ఆమె పిల్లలను పోషించే శక్తి తండ్రికి ఉన్నా, ఆమె అన్నలు, వదినెలు ఆమెపట్ల స్వార్థంగా ప్రవర్తిస్తున్నారని, అందుకే ఆమె ఏదైనా ఉద్యోగం చూచుకుని వేరుగా ఉండాలని అనుకుంటోందని తెలుసుకున్నాడు మధు భర్త పోయాడని తెంపేలెత్తిపోకుండా, పుట్టింటివాళ్ళు సరిగా చూడకపోయినా అక్కడే పడి ఉండాలని అనుకోకుండా, తన కాళ్ళమీద నిలబడి తన పిల్లల భవిష్యత్తును బాగు చేసుకోవాలనే ఆమె నిర్ణయాన్ని ప్రశంసించకుండా ఉండలేకపోయాడు. కేవలం సౌందర్యమే కాకుండా చక్కగా ఆలోచించగలిగే తెలివి, పటుత్వమైన వ్యక్తిత్వం గల ఆమెపట్ల మధుకు అభిమానం ప్రేమ, గౌరవం ఎక్కువ అయ్యాయి చాలాసేపు ఎంతో పరిచయమున్న స్నేహితుల్లా చనువుగా కబుర్లు చెప్పుకుంటూ ఉండిపోయారు.

ఆమె హఠాత్తుగా బయటికి చూసి "అదిగో రిక్షా వచ్చింది. ఇంక వెళదామా" అంది. ఇద్దరూ లేచి బయటకు నడిచారు.

"మీరుండేది ఎక్కడ?" అడిగాడు మధు.

"మాకు తెలిసిన వాళ్ళింట్లో ఉంటున్నాను" అంటూ తనుండేదెక్కడో చెప్పింది నీలవేణి.

ఆమె రిక్షాలో వెళ్ళిపోతుంటే కొద్ది నిమిషాలు అక్కడే నిలబడిపోయాడు మధు

ఆఖరి పరీక్ష వ్రాసేసి బయటకు వచ్చిన నీలవేణి గేటుదగ్గర చెట్టుకింద నిలబడిఉన్న మధును చూడగానే ఆశ్చర్యపోయింది. అతని దగ్గరగా నడిచి "ఇదేమిటి? ఇవాళ మీకు పరీక్ష లేదన్నారు కదా!" అనడిగింది

"అవును! లేదు ఊరకే మిమ్మల్ని చూద్దామని వచ్చాను" అన్నాడు మధు

"మీ రివాళ పరీక్ష చాలా త్వరగా వ్రాసేశారే!" అన్నాడతను.

"ఊఁ! ఈ పేపరు సరిగ్గా వ్రాయలేదు" అంది కొంచెం దిగులుగా.

"మీ రిక్షావాడు మరో అరగంటద్గాని రాడనుకుంటాను" అన్నాడు మధు వాచ్ వంక చూస్తూ.

"అవును." అందామె గేటువంక చూస్తూ.

"కాస్సేపు కూర్చుందామా" అడిగాడతను. ఆమె తలూపింది. ఇద్దరూ ఓ ప్రక్కగా కూర్చున్నారు. నీలవేణి మధు వివరాలన్నీ ఒక్కొక్కటే అడిగి తెలుసుకుంది. కొద్దిసేపటి తర్వాత "మీరు మళ్ళీ పెళ్ళెందుకు చేసుకోకూడదూ?" అంటూ అడిగాడు మధు అకవిమాట వినగానే ఆమె తెల్లబోయింది. మరుక్షణంలో ఫక్కున నవ్వేసింది.

"నేనా? మళ్ళీ పెళ్ళా? ఎవరు చేసుకుంటారు నన్ను? నేను ఇద్దరు పిల్లల తల్లిననే సంగతి మర్చిపోతున్నారు మీరు ఇద్దరు పిల్లల తల్లిని పెళ్ళిచేసుకునేటంత విశాల హృదయం గల మగవాళ్ళున్నారంటూరా ఎక్కడైనా" నవ్వుతూ అందామె.

"ఎందుకుండరు?" అడిగాడు మధు.

"ఊహూఁ! అది మీరన్నంత తేలిక కాదు..." తల వంచుకుని అందామె.

"మీరు.... మీ కభ్యంతరం లేకపోతే నేను మిమ్మల్ని పెళ్ళిచేసుకుంటాను" ఆవేశంగా అన్నాడు మధు.

నీలవేణి ఆశ్చర్యంగా చూసింది మధు వంక తర్వాత నవ్వేసింది.

"నన్ను .... మీరు.... పెళ్ళి చేసుకుంటారా?" అంటూనే గట్టిగా నవ్వేసింది.

"నేను మీకంటే పెద్దదాన్ని! పైగా ఇద్దరు పిల్లల తల్లిని." అంది నవ్వుతూనే.

"కానీ... అవన్నీ" అంటూ ఏదో చెప్పబోయాడు మధు

"ప్లీజ్ మీరింకేం చెప్పకండి! ఒక వేళ మీరు తొందరపడినా అయిదేళ్ళు నా భర్తతో గడిపిన జీవితాన్ని ఈ రెండేళ్ళలో మరచిపోవడం, ఇప్పుడు కొత్తగా మరొకరితో జీవితం ప్రారంభించడం ఈ రెండూ నాకు సాధ్యం కావివి! రెండేళ్ళు కాదు. మరో పదేళ్ళయినా ఆ జ్ఞాపకాలు నన్ను వదలవు. మరో ఆలోచన వేపు నా మనస్సు మొగ్గదు నా దృష్టంతా నా పిల్లల భవిష్యత్తు మీద ఉంది! దయచేసి మీరింకా విషయం మర్చిపొండి." ఖచ్చితంగా అందామె.

మధు ఏం మాట్లాడలేదు. సీరియస్‌గా తయారయిన మధు ముఖాన్ని చూసి అతని చేతిని తన చేతిలోకి తీసుకుని "కోపమొచ్చిందా నా మీద" అంది నెమ్మదిగా.

మధు జవాబివ్వలేదు.

"చూడండీ. ఆవేశంలో జీవితంపట్ల నిర్ణయాలు తీసుకోవడం మంచిది కాదు! మీ దింకా చిన్నవయసు. ఈ వయసుకి ఆవేశం ఎక్కువ. జీవితంలోని అందాల్ని, ఆనందాల్ని అనుభవించాల్సిన వయసు మీది. అన్నీ అనుభవించేసిన వయసు నాది. మీరు నన్ను పెళ్ళి చేసు

తరువాత పేజీల్లో చూడండి!

ఏం జరిగిందే నాతో చెప్పవూ ....

కోవడం న్యాయమే నంటావా? మీరు కాస్త నా తరపున ఆలోచించండి. నా భర్తను నేను విపరీతంగా ప్రేమించాను. ప్రేమిస్తున్నాను కూడా. నా మనసులో నా భర్తకు తప్ప మరొకరికి చోటివ్వ లేను. అలాంటి నన్ను మీరు పెళ్ళిచేసుకుంటే మీకు ఒరిగేదేమిటి? మిమ్మల్ని ఓ మంచి స్నేహితుడిలా నేనెప్పుడూ గుర్తుంచుకుంటాను అలాగే మీరు కూడా నా పట్ల మీ కేర్పడిన ఆకర్షణని, అభిమానాన్ని, ప్రేమని స్నేహం వరకే పరిమితం చెయ్యండి సరేనా?" అంది నీలవేణి చిరునవ్వుతో.

కొద్దిక్షణాలు నిశ్శబ్దంగా గడచినయ్.

"మీ అడ్రస్ ఇస్తారా?" అడిగాడు మధు నెమ్మదిగా.

"ఎందుకు?"

"మీకు ఉత్తరాలు కూడా రాయవద్దంటారా?" విష్ఫూరంగా అడిగాడతను.

ఆమె కొద్దిసేపు ఆలోచిస్తున్నట్లుగా ఉండిపోయింది

"మనం ఉత్తరాలు వ్రాసుకోవడంలో ఏమన్నా ప్రయోజనం ఉందంటారా?" అని అడిగింది కొద్ది క్షణాల తరువాత

మధు సమాధానం చెప్పలేక పోయాడు.

"మీరు నన్ను మర్చిపోరు ఆ

విషయం నాకు తెలుసు నేను మిమ్మల్ని మర్చిపోను. ఒకరినొకరం మర్చిపోలే నప్పుడు ఇక ఉత్తరాలు వ్రాసుకోవడం ఎందుకు? మీకు అసలు విషయం చెప్పనా? నాకు ఉత్తరాలు వ్రాసే అలవాటుగానీ, ఆసక్తిగానీ బొత్తిగా లేవు నేను జీవితంలో వ్రాసిన మొట్ట మొదటి ఉత్తరం మీకేనంటే మీరు నమ్మ రేమో!" అంది నీలవేణి.

మధు విస్మయపోయాడు

"వెళదామా! రిక్షా వచ్చింది." అందామె లేచి నిలబడుతూ.

మధు కూడా లేచాడు ఇద్దరూ కలసి బయటకు నడిచారు

"మీ రెప్పుడూ బెంగుళూరు వెళ్ళేది?" అడిగాడు మధు

"సాయంత్రం ట్రెయిన్‌లో."

"నేను స్టేషన్‌కు వస్తాను" —అన్నా డతను.

"ఎందుకు?" అడిగిందామె

"మీకు వీడ్కోలు ఇవ్వడానికి"

నీలవేణి మాట్లాడలేదు.

"వెళ్ళనా మరి?" రిక్షా ఎక్కబోతూ అడిగిందామె.

తలూపాడు మధు ఆమె ఎక్కగానే రిక్షా వెళ్ళిపోయింది

సాయంత్రం నీలవేణి స్టేషన్‌లో అడుగు పెట్టేసరికి ఎదురుగా మధు కని పించాడు ఆమెను చూడగానే సంతోషంగా ఎదురువెళ్ళాడు.

"మీ కోసం అరగంట నుంచి ఎదురు చూస్తున్నాను" అన్నాడు నవ్వుతూ.

"ట్రెయిన్ వెళ్ళిపోలేదు కదా!" కంగారుగా అడిగిందామె.

"లేదు! ఇంకో పది నిముషాల టైముంది."

"థేంక్ గాడ్!"

"అది ఇలాగివ్వండి" ఆమె చేతి లోని సూట్‌కేస్ అందుకుంటూ అన్నా డతను ఇద్దరూ లోపలికి నడిచారు. లేడీస్ కంపార్ట్‌మెంట్ వెతుక్కొని దాని ఎదురుగా నిలబడ్డారు మధు ఇక జీవి తంలో మరెప్పుడూ చూడలేనేమో నన్నంత ఆతృతగా, తదేకంగా ఆమె వంక చూడసాగాడు. ఆమె ముఖం చూస్తున్న కొద్దీ అతని మనస్సు భారమవుతోంది.

"ఏమి టలా చూస్తున్నారు?" అడిగింది నీలవేణి.

"మీరు ... మీరసలు నాకెందుకు కనిపించారు?" బాధగా అన్నాడతను.

నీలవేణి సమాధానం చెప్పలేనట్టుగా చూసింది.

పిచ్చివాడిలా, ఏదో పోగొట్టుకో బోతున్నవాడిలా చూస్తున్న మధు

తరువాత పేజీల్లో చూడండి !

చూపుల్ని తట్టుకోలేనట్టుగా ఆమె ముఖం తిప్పుతుంది.

హఠాత్తుగా గార్డు విజిల్ వినిపించింది.

"వెళతాను" అంది నీలవేణి ట్రెయిన్ ఎక్కుతూ.

ఆమెనలా చూస్తుంటే ఆమెను రెండు చేతుల్తో చుట్టేసి "ప్లీజ్ మీరెక్కడికి వెళ్ళొద్దు మీరూ నా దగ్గరే ఉండిపోండి. మిమ్మల్ని పూవులతో పూజిస్తాను నేను." అని బ్రతిమాలాలనిపించింది అతనికి.

నీలవేణి ఎక్కిన రెండు నిముషాల తరవాత ట్రెయిన్ కదిలింది.

తలుపు దగ్గరే నిలబడిన నీలవేణి "గుడ్ బై" అంది చేయి ఊపుతూ.

కదులుతున్న రైలును, కనుమరుగవుతున్న నీలవేణిని మతిపోయిన వాడిలా చూస్తూ నిలబడిపోయాడు మధు.